

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా అవసరం




**ముత్తుకూరు, డిశంబర్19, ప్రభాతవార్త:** మానసిక ఉల్లాసానికి క్రీడలు చాలా అవసరమని ఆదాని కృష్ణపట్నం పోర్టు సి.ఇ.ఒ సంజయ్‌గోతా తెలిపారు. సోమవారం పోర్టులోని పరిపాలనా భవనంలో క్రీడాపోటీలను ఆయన ప్రారంభిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఉద్యోగస్తులు పనివత్తిడి లేకుండ ప్రశాంతంగ పని చేసేందుకు ఆటలపోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పోర్టులో పనిచేసే ఉద్యోగస్తులందరు ఈ ఆటలపోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం ఆనందదాయకమన్నారు మహితాషెకావత్, గణేష్ శర్మ, భానుప్ర కాష్, డి. జి.ఎం శ్రీనివాస్, ప్రణీత్, పుచ్చలపల్లి .శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బిట్రగుంటలో రైల్వే ఎడిఆర్‌యం తనిఖీలు

**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో సోమవారం అడిషినల్ డివిజనల్ మేనేజర్ శ్రీనివాసరావు తనిఖీలు చేపట్టారు. ఈ నెల 22వ తేదిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ గూడూరు నుండి విజయవాడ వరకు సెక్షన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించనున్న దరిమిలా ముందస్తు తనిఖీల కోసం ఈయన పర్యటించారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వుండాలని జనరల్ మేనేజర్ తనిఖీలలో ఏవైనా లోపాలు తలెత్తితే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నందవరంలో ఘనంగా 49వ గంథమహోత్సవం



**మర్రిపాడు, డిసెంబర్19ప్రభాతవార్త:** మండలంలోని నందవరంలో వెలసియున్న శ్రీహజరత్ సయ్యద్ అలీముల్లాషా ఖాదరి 49వ గంథమహోత్సవం వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గంథాన్ని పీఠాధిపతి సయ్యద్ అజీజుల్లాషాఖాదరి గృహం నుండి పకీర్ల డప్పుల నడుమ మధ్య దర్గా వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం దర్గా వద్ద గురువర్యులు డాక్టర్ సాని మున్వర్ బాహ అలీషా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గంథప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. అనంతరం దర్గా ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి గిరిజనలకు ఇళ్లు నిర్మిస్తాం : మంత్రి కాకాణి



**వెంకటాచలం డిసెంబర్ 19, ప్రభాతవార్త** నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కుటుంబానికి ఇళ్లు నిర్మించి, ఇచ్చే భాద్యత నాదిని, గిరిజనలకు అండగా ఉండి సొంత ఇంటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి తెలిపారు. మండల పరిదిలోని ఎస్టీ లబ్దిదారులకు జగనన్న గృహాలకు 15 వేలు సిఎస్ఆర్ నిదులు నుంచి ఎస్టీ లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ వర్గాలకు అండగా ఉంటూ, వారి అభ్యున్నతికి అనేక సంక్షేమా కార్యక్రములను పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారు. పేదవాడి సొంత ఇంటి కలను నేరవేర్చ లక్ష్యంతో గతంలో ఎన్నడు లేని విదంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి ఇంటి పట్టాలు మంజూరుతోపాటు, ఇళ్లు నిర్మించి బాద్యతను పూర్తి చేశామన్నారు. ప్రభుత్వ 1.80 లక్షల రూపాయలు వంతున ప్రభుత్వం అందజేస్తున్నప్పటికి గిరిజలకు ఆర్దిక ఇళ్లు నిర్మించుకునేందుకు ఆదనంగా 15 వేలు చేల్లించి నిర్మిణాలు పూర్తి చేయలన్నారు. ఇళ్లు నిర్మించుకోని గృహ ప్రవేశాలు చేసే వరకు లబ్దిదారులు తమ వంతు సహకారంఅందించాలన్నారు. ఈకార్యక్రములో ఆర్డివోమలోల, ఎంపీడివో సుస్మిత, తహశీల్దార్ నాగరాజు, గృహ నిర్మాణ శాఖ డిఈ, వర ప్రసాద్, ఎంపీపి మందా కవిత, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందలవెంకటశేషయ్య, తదితరులు పాల్గోన్నారు.

**జగనన్న క్రీడా పోటీలు ప్రారంభం** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 21న పుట్టిన రోజు సందర్భంగా మండల పరిదిలోని నిడిగుంటపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో సోమవారం జగనన్న క్రీడా పోటీలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రారంభించారు. వాలీబాల్, కబాడీ పోటీలు నిర్వహించునున్నారు. ఈ పోటీలో గెలుపోందిన విద్యార్దులకు మంత్రి చేతులు మీదగా బహుమతులు అందజేయనున్నారు.

## ఇంధన పొదుపు ప్రగతికి మలుపు




**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త** ఇంధన పొదుపు ప్రగతికి మూలం అన్న నినాదాలతో జాతీయ ఇంధన వారోత్సవాల ర్యాలీ సోమవారం సాగింది. ఈ ర్యాలీని కావలి ఆర్డీవో శీనానాయక్ ప్రారంభించారు. కావలి డిఇ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా ఈ వారోత్సవాల ర్యాలీ ఆర్డీవో కార్యాలయం వరకు చేరింది. ట్రాన్స్‌కో డిఇ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎడిఇ నాయక్‌ల ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది, విద్యార్థులు ప్లెకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించారు.

## భూహక్కు పత్రాల పంపిణీ నేడే

**ఆత్మకూరు, డిసెంబర్19ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయంలో జగనన్న భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10గంటలకు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఆత్మకూరు మార్కెట్‌కమిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటుతారని, 11గంటలకు జగనన్న భూ హక్కు పత్రాలను పంపిణీ చేస్తారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. కావున వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## టీడీపీ విజయానికి కృషి చేయాలి



**నెల్లూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ, నారా. చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలంటే ఆయా డివిజన్ల ఇన్‌చార్జ్‌లు, అధ్యక్షులే కాకుండా, నాయకులు కూడా బూత్‌లు తీసుకుని పనిచేస్తేనే పార్టీ అధికారంలోకి వస్తాదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద. రవి చంద్ర పేర్కొన్నారు. సోమవారం నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న టీడీపీ నగర నియోజక వర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి. శ్రీనివాసులురెడ్డి నివాసంలో కోటంరెడ్డి నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో, ప్రధాన నాయకులతో ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి బీద. రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌లుపాల్గొ న్నారు. ఈ సందర్భంగా బీద, అబ్దుల్‌అజీజ్, శ్రీనివాసులురెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారా. చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశాడని, దాంతో మన పార్టీ తిరుగులేని మెజార్టీతో అధికారంలోకి వస్తాదనే అతి నమ్మకంతోనే కిందిస్థాయి నాయకులు, ప్రధాన నాయకులు కూడా పార్టీ చేస్తున్న పనులను ప్రజలకు తెలియచేయక పోవడంతో అధికారాన్ని కోల్పోవాల్సి వచ్చిందని వారు వివరించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని చంద్రబాబు, మాజీమంత్రి నారాయణలు, ఆయా డివిజన్ల నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్, అధ్యక్షులు బూత్‌లు తీసుకుని పనిచేస్తేనే అధికారంలోకి రాగలమని వారు చెప్పారని, దాంతో ప్రతి ఒక్కరు క్లస్టర్ ఇన్‌చార్జులు, ఈవెంట్ ఇన్‌చార్జులు, వార్డు కమిటీలు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, డివిజను అధ్యక్ష, కార్యదర్శుల తో పాటు, నియోజకవర్గంలో ఉన్నటువంటి నాయకత్వంతోపాటు బూత్ కన్వీనర్లను మనం కమిటీలు వేసుకున్నామని, వాటిని నిరంతరం పర్యవేక్షించి వైసీపీ చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు, దాడులు, దౌర్జన్యాలను, అదే సమయంలో గతంలో టీడీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలి యచేయాలని వారు సూచించారు. బూత్ కన్వీనర్ ఆ బూత్ పరిధిలో బాధ్యతగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. యూనిట్ ఇన్‌చార్జ్‌లు ఓటర్ వెరిఫికేషన్, సభ్యత్వ నమోదు బాదుడే బాదుడు కార్యక్రమాలను ఏలా పర్యవేక్షించారో అలా ఈ కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించాల న్నారు. అందరి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని అప్పుడే పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. నగర, రూరల్ నియోజకవర్గంలో దొంగ ఓట్ల నమోదు చేయడం జరిగిందని దానిని పూర్తి స్థాయిలో అడ్డుకున్నారు. 2019లో గెలిచిపోయామనే ఓవర్ కాన్ఫిడెన్స్‌తో సంబరాలు చేసుకుని, పార్టీల కతీతంగా పనిచేసి కూడా ఓడిపోయామని రవి చంద్రన్నారు. నగరానికి ఎన్నడూ లేనివిధంగా ఆనాడు నారాయణ, అబ్దుల్‌అజీజ్‌లు ఎనలేని అభివృద్ధి చేశామన్నారు. అభివృద్ధి వేరు ఎన్నికలు వేరని ఆయన అన్నారు. ఈ నియోజకవర్గం 25 ఏళ్ళ సుదీర్ఘకాలం టీడీపీ జెండా రెపరెపలాడాలండే ఆయా డివిజన్ల నాయకులు, ఇన్‌చార్జ్‌లు, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లకే సాధ్యమని, వారితోపాటు పూర్తిస్థాయిలో నాయకులు కూడా వర్గాలు లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే అది సాధ్యమౌతుందన్నారు. ఈసారి వైసీపీపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందని అందరూ అంటున్నారని, గతంలో కూడా అలాంటి భ్రమలో ఉండే ఓటమి పాలవడం జరిగిందని గుర్తుచేశారు. భ్రమలు విడనాడి మనం అతిగా ఊహించుకుని కష్టపడకుండా ఉంటే గతంలో జరిగిన పరిణామాలే మరలా పునరావృత్తం అవుతాయన్నారు. ఈ నియోజకవర్గంలో జిల్లా నాయకత్వం, అధిష్టాన ఆలోచనలతోనే వర్గాలు ఏర్ప డ్డాయన్నారు. వీటన్నింటిని రూపుమాపాలంటే అందరం సమిష్టిగా పనిచేసి పార్టీ అధికారంలోకి తీసుకొద్దామని వారు వక్కాణించారు. ఏస్థాయి నాయకుడైనా ఒక బూత్ తీసుకుని పనిచేసి పార్టీ 2024లో అధికారంలోకి వచ్చేలా కష్టించి పనిచేయాలన్నారు. మీరు పనిచేసే బూతే మీకు చంద్రబాబునాయుడు పనిచేయాలా వద్దా అనేది ఆధారపడి ఉం టుందన్నారు. సీనియర్లు అందరూ ఏ బూత్‌లో ఎవరిని పెట్టినా ఆబూత్‌ల బాధ్యత మీదేనని తెలిపారు. చంద్రబాబునాయుడు బూత్‌లోని ఓట్ల ఎంత మెజార్టీ వస్తుందో దానిని దృష్టిలో మమ్మల్నే ప్రశ్నిస్తున్నాడని బీద గుర్తుచేశారు. చంద్రబాబునాయుడు ఈనెలలో జిల్లాలో పర్యటిస్తారని 28న కందుకూరు, 29న కావలి, 30న కోవూరు నియోజకవర్గాల్లో పర్యటిస్తారని ఆయన వెల్లడించారు. అనంతరం అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ వైసీపీ అధర్మ యుద్ధం చేస్తోందని రూరల్ నియోజకవర్గంలో తిరుగుతుంటే ప్రజల పడుతున్న కష్టాలు తలచుకుంటే కన్నీరు వస్తోందన్నారు. ప్రజలు వైసీపీ నేతలు పెడుతున్న అక్రమ కేసులకు భయపడుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి పట్టం కట్టడం ఖాయమని ఆయన అన్నారు. కోటంరెడ్డి మాట్లాడుతూ ప్రాణం కన్నా పార్టీయే ముఖ్యమన్నారు. దాడి ఘటన జరిగి ఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు ఓటర్ వెరిఫికేషన్ గురించి కార్యకర్తలకు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లను అడుగుతూ వచ్చానన్నారు. పార్టీ కార్యక్రమాలేవీ ఆగకూడదని కోటంరెడ్డి సూచించారు. చంద్రబాబుని సీఎంని చేసే దాకా ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఓర్పుతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చేజర్ల. వెంకటేశ్వర్లురెడ్డి, కాకర్ల. తిరుమలనాయుడు, ఉచ్చి. భువనేశ్వరప్రసాద్, కప్పిర. శ్రీనివా సులు, సాబిర్‌ఖాన్, మొయినుద్దీన్, కువ్వారపు. బాలాజీ, మామిడాల. మధు, నారా. శ్రీనివాసులునా యుడు, ఖాదర్‌బాషా, కప్పిర. రేవతి, మంగమ్మ, గుత్తా. అన్నపూర్ణ, దారపనేని. బ్రహ్మానాయుడు, ఆకుల. హనుమంతు, వినుకుల. సుధాకర్, పసుపులేటి. మల్లి ఖార్జున్, ప్రశాంత్, మామిడాల. మధు డివిజన్ నాయకులు ఇన్‌చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని గ్రామాలను సాధిస్తాం



**చేజర్ల, డిసెంబర్19ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో సమస్యలులేని గ్రామాలను తీర్చిదిద్ద డమే లక్ష్యంగా పనిచేస్తామని ఆత్మకూరు శాసనస భ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొల్లపనాయుడుపల్లిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లోను సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు . కొల్లపనాయుడుపల్లిలో ఆదివారం గడపగడపకు తిరిగి సమస్యలను గుర్తించామన్నారు. సోమవారం గ్రామ సభను నిర్వహించి అర్జీలను స్వీకరించడం , ఆ అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు అందించి పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ప్రభుత్వం పనితీరును తెలుసుకోవడంతో పాటు వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందజేశాము , అవి లబ్ధిదారులకు అందాయా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకోవడం, ప్రభుత్వం పనితీరు గురించి ప్రజాభిప్రాయం సేకరించడం , సమస్యలను గుర్తించడం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారంకోసం మండల కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామాల్లోనే పరిష్కరించుకునేందుకోసమే సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేశారన్నారు. అధికారులు సమస్యలను గుర్తించి ప్రతి వారం సచివాలయాల పరిధిలో రివ్యూ చేయడం , మండల స్థాయి అధికారులు నెలకోసారి ప్రతి సచివాలయాన్ని సందర్శించి సమస్యలను స్వీకరించడం వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వైకాపా మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, నెర్నూర్ సర్పంచ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ బూదళ్ళ వీరరాఘవరెడ్డి, స్థానిక నాయకులు వెన్నపూస పెంచలరెడ్డి, సంగటి రామకృష్ణారెడ్డి, శివరామిరెడ్డి, పలుకూరు శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిడిఒ ఎన్. విజయలలిత , వ్యవసాయాధికారి వి. శశిధర్, చిత్తలూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ నవీన్, జ్యోతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కృష్ణ, పంచా యతీరాజ్ ఎఇ జయరామిరెడ్డి, ఎపిఎం సుజన, పంచాయతీ కార్యదర్శులు కరియావుల వెంకటేశ్వర్లు, అచ్చి ఆంజనేయులు, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ఆలయ భూములను కాపాడాలంటూ వినతి**

చేజర్ల మండలం చిత్తలూరు వీరభద్రస్వామి ఆలయ భూములను కాపాడాలంటూ ఆ గ్రామస్తులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. చిత్తలూరు వీరభద్రస్వామి ఆలయానికి సంబంధించిన 25.55ఎకరాల భూమి ఆదూరుపల్లిలో ఉందని ఈ భూమిని పలువురు ఆక్రమించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈఆక్రమణల నుంచి ఆలయ భూ ములను కాపాడాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు.

**పొదుపు సంఘాలకు చెక్కులు పంపిణీ**

మండలంలోని పొదుపు సంఘాలకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులకు సంబంధించి చెక్కులను ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. చేజర్ల వెలుగు కార్యాలయంలో ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలను ఉన్నత స్థితిలోకి తీసుకువెళ్ళేందుకు ఉపయోగించాలన్నారు .రుణాలను దుర్వినియోగం చేసి ఇబ్బందులు పడకుండా ఉండాలని ఆయన సూచించారు. 60 లక్షల మేర రుణాలను ఎస్సీ, ఎస్టీ గ్రూపులకు అందజేసినట్లు ఎపిఎం సుజన పేర్కొన్నారు.

# స్పందన అర్జీల పట్ల అత్యంత ప్రాధాన్యత



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చే అర్జీల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, సంయుక్త కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డీఆర్‌వో వెంకట నారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చుకుని అర్జీలు ఇచ్చేందుకు జిల్లా కేంద్రానికి వస్తుంటారని, వారి అర్జీలను సానుకూల దృక్పథంతో పరిశీలించి సముచిత రీతిలో నిర్దిష్టమైన గడవులోగా పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన అర్జీల పట్ల అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రతి వారం సమీక్షించడం జరుగుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో పరిష్కారం అవుతున్న అర్జీల విషయంలో జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి రోజు కొంత సమయం కేటాయించి అర్జీల పరిష్కారంలో నాణ్యతను గమనించి క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# లీగల్ కేసుల పరిష్కారానికి స్పందించండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన లీగల్ కేసుల పరిష్కారానికి అవసరమైన అన్ని దస్త్రాలను సకాలంలో సిద్ధం చేసి, వీలున్నంత త్వరగా కేసులు పరిష్కారం అయ్యేలా అధికారులు స్పందించాలని కమిషనర్ డి.హరిత ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ చాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటివరకు పెండింగులో ఉన్న కోర్టు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థకు చెందిన ఆస్తుల ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షించాలని సూచించారు. కార్పొరేషన్ సూచించిన నిబంధనల మేరకే భవన నిర్మాణాలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పంటపాళెం సర్పంచ్ ఆలపాక ఆద్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం



**ముత్తుకూరు, డిశంబర్19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పదకాలతో అందరు సుభిక్షంగావున్నారని వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్దనరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పట్టపాశెం పంచాయతితో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ఆలపా క.శీనయ్య ఆద్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగ మంత్రి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రన్నారు. స్తానిక పరిశ్రమల్లో చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు. సి.ఎం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నా రు. సచివాలయ వ్యవస్త ఒక చారిత్రాత్మక ఘట్టమన్నా రు. దీనివల్ల అర్హులైన వారికి సంక్షేమపదకాలు వారి ముంగిటదగ్గరకు వెళ్ళి అధికారులు అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నో రోజులనుంచి మత్యకారేతర ప్యాకేజి ఎపుడు వస్తుందని ఆశతోవున్న ప్రజలకు వారి ఆశలను అడియాసలు చేయకుండ మండలంలోని 20పంచయతీలకు పంపిణిచేయడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం వై.సి.పి అక్ష్యమని ఆయన అన్నారు. మాండూస్ తుఫాను వల్ల దెబ్బతిన్న రైతాంగానికి 80శాతంసబ్సిడితో విత్తనాలు పంపిణిచేయడం జరుగుతుందన్నారు. గడపగడపకు ఎక్కడకు వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా. విష్ణువర్ధనరెడ్డి, ఎం.పి.పి గండవరపు సుగుణ, నాయకులు మారు. సుధాకర్‌రెడ్డి ,ప్రభాకర్‌నాయుడు ,ఎం.పి.టి.సి విజయకుమార్, ఉపసర్పంచ్ బ్రహ్మానందం, తహసిల్దార్ మనోహర్‌బాబు, వి.ఆర్.ఒ పోల య్య, పంచాయతి కార్యదర్శి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**విడవలూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన విడవలూరులో క్రిస్మస్ సందర్భంగా పాస్టర్ శేఖర్‌పాలు ఆద్వర్యంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో క్రీస్తు పుట్టుక గురించి దైవ సందేశం అందించారు. ఏసు క్రీస్తు పుట్టుక వలన పాపిక పాప క్షమాపణ జరిగిందని ఏసే లోక రక్షకుడని తెలియజేస్తు ప్రజలందరు శాంతి సమాధానాలతో సంతోషంగా జీవించాలని కోరారు. అనంతరం సుమారు 100 మందికి పేదలకు వస్త్రదానం చేసి ప్రేమ విందును అందించారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు




**విడవలూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:** విడవలూరు మండలం తుమ్మగుంట గ్రామంలో గల రైతు భరోసా కేంద్రంలో రైతులకు అవసరమైన ఫర్టిలైజర్స్ అందు బాటులో గలవని విలేజి అగ్రికల్చర్ అసిసె ్టంట్ ఏ చెంచులక్ష్మి తెలియజే శారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో వరి వంగడమైన నెల్లూర జిలకర్ర, షుగర్‌లెస్ అందించడం జరుగుతుందని చెప్పారు. మొదటి దఫాలో డిఏపి అందించామని, ఈదఫలో యూరియా ఆర్‌బికె కేంద్రంలో ఉందని మార్కెట్‌రేటు కంటే తక్కువ ధరకు లభిసు ్తందని కావున రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## కావలి ఎయంసి వైస్ చైర్మన్‌గా ఊటు శ్రీకాంత్‌రెడ్డి



**అల్లూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త:** కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఊటు శ్రీకాంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో అల్లూరులో ఆయన సన్నిహితులు, స్నేహితులు సంబరాలు చేసుకున్నారు. కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతా ప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో జరిగింది. అల్లూరు వాసి ఊటు శ్రీకాంత్‌రెడ్డి రైతు కుటుం బం నుంచి కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎదిగి ప్రమాణస్వీకారం చేయడంతో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అభినందించారు. నాపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి అల్లూరు నుండి వందల సంఖ్యలో సన్నిహితులు, స్నేహితులు, పార్టీ నేతలు హాజరయ్యారు.

## సైనికుల సహాయార్థం విరాళం అందజేసిన డిఎస్ఆర్ విద్యార్థులు

**అల్లూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త:** దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్‌లోని శారద ప్రైమరీ స్కూలు విద్యార్థులు సోమవారం సైనికుల సహాయార్థం విరాళం అందజేశారు. ఎంఇవో నాగేశ్వరరావు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేశారు. సైనికుల సహాయార్థం సేకరించిన పది వేల 685 రూపాయల విరాళాన్ని ఎంఇవోకి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఇవో అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నాగార్జునరెడ్డి, ఉపాధ్యాయులు పెంచలబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అదోగతి పాలు..ఈ రాష్ట్రానికి ఇదేం ఖర్మ




**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త:** సియం జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందని ఈ రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ టిడిపి నేతలు దుయ్యబట్టారు. కావలి పట్టణ 15వ వార్డు ముసునూరులో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాలతో సోమవారం సాయంత్రం టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ ప్రదర్శనగా ఇంటింటికి తిరిగి టిడిపి నేతలు కరపత్రాలు అందజేశారు. ముసునూరులోని ప్రతి ఇంటి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ పాలనలోనే రోడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించారని ప్రజలు చెప్పారన్నారు. మూడున్నరేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి గాలికొదిలేశారని చెప్పారన్నారు. ప్రజల్ని పట్టించుకోలేదన్నారు. మురికి కాలువులు లేక, దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. చిన్నపాటి వర్షానికి మురుగు నీరు రోడ్లపైకి ప్రవహించి ప్రజల్ని రోగాల బారిన పడేస్తుందన్నారు. వైసిపి పాలనలో ఏ ఒక్కరికి రుణాలు ఇవ్వలేదన్నారు. నిత్యావసర వస్తువులు, ఇతర చార్జీలు పెరిగిపోయాయన్నారు. ప్రజలు బ్రతకలేక తల్లడిల్లిపోతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని సమస్యలన్ని పరిష్కరిస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వం ఒక్క తెలుగుదేశ ప్రభుత్వమేనన్నారు. తిరిగి ఈ రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈసారి ప్రజలు మోసపోయి వైసిపికి ఓట్లు వేస్తే అంధకారంలో బతకాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగమనేని హరిబాబు, నలబోతు శ్రీనివాసులు, ఏగూరి చంద్రశేఖర్, షేక్ మస్తాన్, దార్ల శివ, సన్నిగంటి భాస్కర్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## ఇకనైనా చుక్కల భూముల సమస్యను పరిష్కరించాలి



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త:** కావలి పట్టణంలో సర్వే నెంబరు 2008/2 జనతాపేట నార్తు చుక్కల భూముల సమస్యను ఇకనైనా పరిష్కరించాలని చుక్కల భూముల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కావలిలో ప్రదర్శన నిర్వహించారు. 150 మంది బాధితుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని కావలి ఆర్డీవో శీనానాయక్, తహశీల్దార్ మాధవరెడ్డిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఈ సమితి కన్వీనర్ చాకలకొండ శారద మాట్లాడారు. ఈ రోజు స్పందన కార్యక్రమంలో చుక్కల భూముల పోరాట సమితి బాధితులం రెవెన్యూ అధికారులను కలిసి ఆఖరి ప్రయత్నంగా మళ్లీ అర్జీలు ఇవ్వడం జరిగిందన్నారు. చుక్కల భూముల జాబితా నుంచి తమ స్థలాలకు, ఇళ్లకు విముక్తి కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించకపోతే దశల వారీ ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో చుక్కల భూముల బాధితులు పాల్గొన్నారు.

## పైరును వారే ద్వంసం చేసుకొని మాపై బురదచల్లుతున్నారు



**జలదంకి, డిశంబర్19, ప్రభాతవార్త:** మాపూర్వికుల నుంచి సంక్రమించిన భూమికి అక్రమంగా హక్కులు కల్పించుకొని నాభూమంటూ వరినాటడమే కాకుండా పైరును వారే ట్రాక్టర్‌తో తొక్కించుకొని వేరేవారిపై బురదచల్లుతున్నాడని జలదంకి మండలం గోపన్నపాళానికి చెందిన గందు. నారాయణమ్మ ఆరోపించింది. ఇటీవల గ్రామానికి చెందిన ఎదురూరు రామిరెడ్డి తన పొలంలోని వరిపైరును సర్పంచ్ వర్గీయులు ద్వంసంచేశారని ఆరోపించిన నేపద్యంలో సోమవారం ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇరగల సత్యన్నారాయణ, గందు. నారాయణమ్మ, ఎదురూరి. మాల్యాద్రి, గందు. రమణారెడ్డి, జనార్ధనరెడ్డిలు సోమవారం జలదంకిలో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి రామిరెడ్డి ఆరోపణలను ఖండిచారు. పొలం విషయమై మేము కోర్టును ఆశ్రయించామని నోటీసులు రావడంతో రామిరెడ్డి ఈనాటకానికి తెరదీశారని వారు అన్నారు. నాటుద్వంసం మేమెందుకు చేస్తామని వారు ప్రశ్నించారు. బుదర దుక్కిలో తిరిగే సామర్ద్యం తన ట్రాక్టర్‌కు లేదని ఇరగల సత్యన్నారాయణతెలిపారు పైగా ఆరోజు నాట్రాక్టర్ పిండికట్టలు ఏసుకువచ్చి రైతుఇంటిముందే వుంచామని చెప్పారు. ఇది గ్రామస్తులందరకి తెలుసని అన్నారు. నాటే సమయంలో రామిరెడ్డి వారి బందువర్గాన్ని, కాపలాగవుంచుకొని నాటించారని వారి పొలమే అయితే ఇదంతా ఎందుకని వారు ప్రశ్నించారు. కాబట్టి అక్రమంగా హక్కులు కలిగిననాభూమిపై అధికారులు ప్రశ్నిస్తారన్న అనుమానంతో రామిరెడ్డి తొక్కించారన్న కథ సృష్టించి మాపై బురదచల్లుతున్నారని వారు స్పష్టంచేశారు. కావున అధికారులు విచారించి తగు న్యాయంచేయాలని వారు కోరారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండుగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన కొప్పాల రఘు



**నెల్లూరు టౌన్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నెల్లూరు కొండయ్యపాళెం గేట్ సెంటర్‌లోని గిరిజన సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (యానాదులు) ఐటీడీఏ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఉన్న ఆధార్ కేంద్రాన్ని సోమవారం విజిలెన్స్ మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కొప్పాల రఘు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన తెగకు చెందదిన వారు ఆధార్ నమోదు ఉచితంగా చేసుకోవచ్చుని ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సస్థాయి తహసీల్దారులు అధ్యక్షతన జరుగు పౌర హక్కుల దినోత్సవం గ్రామ సభలో ఎక్కువ గిరిజన వాడల నందు అనేక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. వారి సమస్యలకు ప్రధాన కారణమైన కారణాలు ఆధార్ కార్డులు లేకవపోవడం వలన ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు సంక్షేమాలు వారికి అందడంలేదని తెలిపారు. కావున జిల్లాలో ఉన్న గిరిజన ప్రజలందరూ కూడా ఐటీడీఏ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రానికి వచ్చి ఉచితంగా మీ ఆధార్ నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎన్‌పిఎస్ సమితి నాయకులు వీరతాటి వెంకటేశ్వర్లు, గిరిజన నాయకులు పోలయ్య, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రావల్ మాఫీయాకు అడ్డాగా మారిన రామాపురం గ్రామం



**కొడవలూరు డిసెంబర్ 19 ప్రభాతవార్త:** గ్రావుల్ మాఫీయాకు అడ్డాగా మారిన రామాపురం గ్రామం అని కోవూరు తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తెలిపారు. కొడవలూరు మండల, యల్లాయపాలెం గ్రామలోని, ఎన్టీఆర్ కాలనీ, రామపురం గ్రామం నందు సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు కేతు వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ' ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్ర మారికి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ యర్ర గ్రావుల్ అక్రమ తవ్వకాల భూములను పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నాయకుడు నారా చంద్రబాబు నా యుడు పిలుపు మేరకు ' ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వ పాల నలో ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి కోసం పోరాటం చేసేందుకు తెలుగుదేశం పార్టీ ఈ కా ర్యక్రమం చేపట్టింది అని తెలిపారు. రామపురం గ్రామ యర్ర గ్రావుల్ మాఫీయాకు అడ్డగా మారిందని, గ్రామ ప్రజ లు అవేదనను వ్యక్తం చేస్తున్నారు అని తెలిపారు. అనుమతి లేకుండా గ్రావుల్‌ను దాదాపుగా 20 అడుగుల లోతు వరకు యర్రగ్రావుల్ తవ్వకాలు జరిపిన వైనం అన్యాయం అనివెల్లడించారు. ఎమ్మెల్యే ప్రసన్న కు మార్‌రెడ్డి నిజాయితీతో వ్యవహరిస్తే, ఖచ్చితంగా యర్ర గ్రావుల్ తవ్వకాలకు అనుమతి ఎంత ఉంది అని ప్రశ్నించారు. అనుమతి ఉంటే శ్వేత పత్రాన్ని బయట పెట్టమని సవాల్ విసిరారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన సర్వే నెంబరు 1034,1035 భూములను అక్రమార్కులు చేతుల్లో పడిందని అవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెముకుల కృష్ణచైతన్య, కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, చక్కా మధన్, భూలోకం విజ య్‌కుమార్, గరికపాటి రాజేంద్ర, కరకటి మల్లికార్జున్, జోన్నా శివకుమార్, చెముకుల వెంకయ్య, మాగుంట సతీష్‌రెడ్డి, బోడుగు శ్రీనివాసులు, కోడూరు బుజ్జిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు చెట్లతో రైతుల నిరసన



**ఉదయగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త:** మెట్ట మండలమైన ఉదయగిరి ప్రధాన జీవనాధారమైన పసుపు రైతులు పంటను నష్టపోయారనిప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారంస్దానిక వ్యవసాయ ఏడిఎ కార్యాలయం ఎదుట పసుపు రైతులతో నిరసన తెలిపారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతు ఉదయగిరి ,సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు, మండలాల రైతులు 8 వందల ఎకరాల పసుపు పంటను ఏకరాకిలక్ష 50 వేలరూపాయాలు ఖర్చుపెట్టి వడ్డికి తెచ్చిన డబ్బులతో పెట్టుబడిగా పెట్టి పంటను వేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంట చేతికి వస్తున్న తరుణంలో దుంపకొళ్లు రావడం రైతులను ఇబ్బందికి గురిచేసిందని గత సంవత్సరం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతనష్టం జరిగినా వ్యవసాయాధికారులు గ్రామాలలో పర్యటించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నకు జరిగిన నష్టాన్ని వ్యవసాయ సిబ్బంది గుర్తించి ప్రభుత్వం చేత నష్టపరిహారం ఇచ్చే విధంగా కృషి చేయకపోతే ఎపి రైతు సంఘం ఆద్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాలుగుమండలాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్‌ఎంఎస్ పరీక్షకు శ్రీ గురుస్థాన్‌కు చెందిన 27 మంది విద్యార్థులు హాజరు

**ప్రభాతవార్త-విద్య్, డిసెంబరు 19, :** 2023-24 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌లో అర్హత సాధించేందుకు చెన్నైలో జరిగిన ప్రవేశ పరీక్షలకు విద్యార్థులు హాజరైనట్లు నెల్లూరులోని కొత్తూరు ప్రాంతంలో ఉన్న శ్రీ గురుస్తాన్ కోచింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ షేక్ బీబీజాన్, కరస్పాండెంట్ మహమ్మద్ ఖాన్‌లు సంయుక్తంగా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరవ తరగతి, తొమ్మిదవ తరగతిలో ప్రవేశం కొరకు చెన్నైలో జరిగిన ఈ పరీక్షలకు తమ కోచింగ్ సెంటర్‌కు చెందిన 27 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్షల్లో అర్హత సాధించిన వారు రాష్ట్రీయ మిలిటరీ స్కూల్‌లో ప్రవేశాలు కల్పిస్తారని తెలిపారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రవేశ పరీక్షలు దోహదపడతాయని వారు పేర్కొన్నారు. తమ కోచింగ్ సెంటర్ నందు నవోదయ, సైనిక్, ఆర్‌ఎంఎస్, రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజీ తదితర ప్రవేశ పరీక్షలకు ఉత్తమ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.



## దళిత, గిరిజనుల 27 సంక్షేమ పథకాలు రద్దు చేయడం దుర్మార్గం




**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త:** జగనన్న ప్రభుత్వం దళిత, గిరిజనులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేయడం దుర్మార్గమని వాటిని వెంటనే పునరుద్ధరించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి డిమాండ్ చేశారు. దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ జనంతో సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మల్లి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు వచ్చే పథకాలకు కోట్ల రూపాయల నిధులను ఖర్చు పెట్టకుండా నవరత్న పథకాలు పేరు చెబుతూ దళిత, గిరిజనుల అభ్యున్నతికి గండికొడుతున్నారన్నారు. నవరత్నాలలో భాగమైన అమ్మఒడి, సంక్షేమ హాస్టల్స్ నిర్వీర్యమైపోయాయన్నారు. వసతులు లేక విద్యార్థులు తల్లడిల్లుతున్నారన్నారు. భూమి కొనుగోలు, వ్యవసాయ పరికరాలు, బ్యాంకుల నుంచి రుణాల పథకం, కోచింగ్ సెంటర్లు, సివిల్ సర్వీస్‌లకు ఇచ్చే శిక్షణ, ప్రమాదంలో మరణించినా, గాయపడినా అందజేసే నిధులు అన్నింటిని రద్దు చేశారన్నారు. 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఆర్థికంగా వెను కబడిన వారు అప్పుల బాధలలో చిక్కుకొని తల్ల డిల్లుతున్నారన్నారు.

రద్దు చేసిన పథకాలన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కు మోహన్‌రావు, జెండా వాసు, జస్వంత్, చౌటూరు వెంకటరత్నం, గిరిజన నాయకులు చౌటూరు వెంకయ్య, బ్రహ్మయ్య, ప్రభాకర్‌రావు, గల్లా తిరుపతి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల పేరుతో దగా చేస్తున్న నాయకులు,అధికారులు



**బుచ్చి డిసెంబర్ 19 ప్రభాతవార్త:** చెన్నూరురోడ్డులో రోడ్డు ఆక్రమణలు తొలగిస్తున్నామని రోజుకొక సర్వేచేసి ప్రజల ఆస్తులన్ని అధికారపార్టీ నాయకులు,అధికారులు ధ్వంసం చేస్తున్నారని నియోజవకర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు.చెన్నూరురోడ్డులో కాలువలు పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు చెన్నూరురోడ్డుకి అసలు సెంట్రల్ లైటింగ్ అవసరమా అని ఆయన ప్రశ్నించారు. రోజుకొక సర్వే చేస్తు ప్రజల ఆస్తులు ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే,నాయకులు లబ్దిపొందేందుకే ఈరోడ్డు ఆక్రమణలు తొలగింపు సెంట్రల్ లైటింగ్ పనులు అని ఆయన తీవ్రంగా దుయ్యపట్టారు. ఒకసర్వేకి,ఒకసర్వేకి సంబంధం లేదు. ఆర్అండ్‌భి అనుమతులు లేవు, మున్సిఫల్‌శాఖ వారు ఏవిధంగా సర్వే చేశారని ఆయన ప్రశ్నించారు.గతంలో సుమారు 4 అడుగులున్న కాలువను ప్రస్తుతం 3 అడుగులకన్నా తక్కువగా నిర్మాణం చేయడమేనా అభివృద్ధి అంటే అని ఆయన ప్రశ్నించారు.డైకాలాట్ ప్రకారం చేశారా అని ప్రశ్నించారు. ఈ ఆక్రమణల తొలగింపుమేరుతో కోట్ల రూపాయాలు నష్టం వాటిల్లింది అని ఆరోపించారు. అసలు ఈరోడ్డుకి ఎంత మంజూరు అయింది.ఆ మంజూరు అయిన నిధులు దేనికి చేయనున్నారో బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈరోడ్డు నాయకుల లబ్దికోసమే చేస్తున్నారని అనిపిస్తుందని ,నాయకులకు చిత్త శుద్ధి వుంటే ఎంత నిధులు మంజూరు అయింది. ఆఅంచనాలలో ఈరోడ్డుకి ఏమి చెయా ్యలో అన్ని బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,వింజం రామానాయుడు, బత్తల హరికృష్ణా, తాళ్ల నరసింహస్వామి, బండ్ల కొండయ్య ,దుగ్గిశెట్టి హరినాద్,వల్లూరు శ్రీనివాసులు,దశరద్,మైనార్టీ నాయకులు అక్తర్,సొల్లేటి ప్రభాకర్ తదితరులున్నారు.

## రామస్వామిపాళెం గిరిజన కాలనీలో దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట మేజర్ పంచాయతీలోని రామస్వామిపాళెం గిరిజన కాలనీలో కాండ్ర సతీష్‌నాయుడు యువనేస్తం బృందం ద్వారా గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేశారు. గిరిజన కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌దాత సమకూర్చిన దుప్పట్లను గిరిజనులకు పంపిణీ చేసి దాత ఔదార్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బాపట్ల వెంకటపతి, జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, పీట్ల ప్రత్యూష్, శ్రీనివాసులు, పాస్టర్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు,డిసెంబరు 19 ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో జలజీవన్ మిషన్ పథకం కింద జరుగుతున్న పనులు మరింత వేగవంతం కావాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసకుమార్ అన్నారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో ఐదు మండలాల ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనులు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిధంగా చేపట్టే నిర్మాణ పనులు సైతంలో నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. అదేవిధంగా గ్రామ సచివాయాల పరిధిలో మంజూరైన కామన్ టాయిలెట్ పనులు కూడా వేగవంతం అయి సకాలంలో పూర్తిచేసేలా ఆయా మండలాల ఏఈలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు , తుపాను కారణంగా ఎక్కడైనా మరమ్మతులు ఏర్పడ్డాయా అని డీఈ లీలాప్రకాష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు జగదీష్ బాబు, ఎం. వినయ్‌కుమార్, బి. హాజరత్తయ్య, ఏ. రమేష్, ఆర్. హరికృష్ణలు ఉన్నారు.

## రుణాల మంజూరులో ఎవరికీ నగదు ఇవ్వనవసరం లేదు



**కోవూరు,డిసెంబరు 19 ప్రభాతవార్త :** బ్యాంకు రుణాలతో పాటు స్త్రీనిధి, ఉన్నతి, ఇతర రుణాలు మంజూరు చేసే సమయంలో ప్రాజెక్టులో పనిచేస్తున్న ఏ స్థాయి సిబ్బందికైనా రుణం మంజూరు చేయుటకు డాక్యుమెంట్ తయారు చేసే సమయంలో జెరాక్స్ ఖర్చులకు, రవాణా ఖర్చులకు ఇతర ఖర్చులకు ఎలాంటి నగదు పొదుపు గ్రూపులు ఇవ్వాల్సిన అవసరం లేదని సంఘమిత్ర ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు రుణాలు, స్త్రీనిధి, ఉన్నతి సీఐఎఫ్ ఇతర రుణాలు తిరిగి చెల్ల్లింపు చేయడంలో క్షే త్రస్థాయి సిబ్బంది ద్వారా సంబంధిత బా ్యంకులకు,స్త్రీనిధి ఖాతాకు ఉన్నతి ఖాతాకు చెల్లింపులు చేయరాదన్నారు. కేవలం సంఘసభ్యులు మాత్రమే బ్యాంకు నందు చెల్లంపులు చేయాలన్నారు. చేపట్టే చెల్లింపులు కేవలం చెక్కు,ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చేయాలన్నారు. చేసిన వాటికి తప్పనిసరిగా రసీదును పొందాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా చెల్లింపులు నగదు రూపంలో చేయరాదన్నారు. రుణాలు పొందిన వెంటనే చెల్లింపుకు సంబందించిన వాయిదాల పట్టికను సంబంధిత వీవోఏ , సీసీల నుంచి పొందాలన్నారు. సంఘం,సంఘబందాలలో జరిగే ఆర్థిక పరమైన లావాదేవిలలో సిబ్బంది ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడిన ఎడల అట్టి వారిపై ఫిర్యాదు చేసేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసి ఫిర్యాదు కేంద్రం ఫోన్‌నెంబర్ 9000278477 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. అదేవిధంగా తీసుకున్న రుణాలను సంఘం ఆర్థికాభివృద్ధికి తోడ్పడేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ,కార్యదర్శి ధనమ్మ,సీసీలురాజశేఖర్,తదితరులుఉన్నారు.

## గృహ నిర్మాణాలు వేగవంతం కావాలి



**కోవూరు,డిసెంబరు 19 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని జగనన్న కాలనీల్లో నిర్మాణం జరుగుతున్న గృహాలు మరింత వేగవంతం అయ్యేలా గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ, తదితరులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి ఆయన మాట్లాడుతూ ఇంకా ప్రారంభం కాని గృహాలను గుర్తించి వాటిని యుద్ధప్రతిపదికన ప్రారంభించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణం చేసే కాంట్రాక్టర్లకు లబ్దిదారులు తమవంతుగా సహకరించి సకాలంలో నిర్మాణాలు పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## నేడు మహిళలకు ఆటల పోటీలు



**కోవూరు,డిసెంబరు 19 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలుఎ నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో సెమవారం ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే నల ్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జపన్మదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం, లెమన్ స్పూన్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విజేతలకు ఈ నెల 21వ తేదిన ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా బహుమతులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యాలయంలో జరిగే ముఖ్యమంత్రి బర్త్‌డే కేక్ కటింగ్, తదితర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## మంచానికే పరిమితమైన వ్యక్తికి హ్యాపీ సేవా సంస్థ చేయూత



**కావలి రూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** కావలి పట్టణ 18వ వార్డు కొత్త శివాలయం వెనుక జామాయిల్ తోట పక్కన నివసిస్తున్న గోచిపాతల శ్రీనివాసులు గత ఆరు సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిని మంచానికే పరిమితమయ్యాడు. హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం కట్టా నోయల్‌రాజ్ కారు డ్రైవర్ షేక్ రెహ్మాన్‌బాషా సహకారంతో గోచిపాతల శ్రీనివాసులుకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా హ్యాపీసేవా సంస్థగౌరవాధ్యక్షులుఎస్.కె.ఖాదర్‌బాషామాట్లాడుతూ శ్రీనివాసులు కుటుంబం వుండటానికి ఇల్లు లేక, సరైన వైద్యం అందక, తినడానికి ఆహారం లేక ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడుతూ దాతల సహకారం కొరకు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ నేపధ్యంలో ఆ కుటుంబానికి రెహ్మాన్‌బాషా తనకు తోచిన సాయాన్ని అందించడం అభినందనీయమన్నారు. వైద్యం చేయించుకోలేని స్థితిలో వున్న శ్రీనివాసులను దాతలు ఎవరైనా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా, ఉపాధ్యక్షులు విజయ్ దేవరకొండ, షేక్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం



**గుడ్లూరు, డిసెంబరు 19, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గుడ్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ పులి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు సమస్యలపై ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విదుల పట్ల నిర్లక్ష్యం వీడాలి



**ఉదయగిరి డిసెంబర్ 19 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కా ర్యా ల య ం ల లో సోమవారం మండల పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జలజీవ న్‌మిషన్ స ం బ ం ధి ం చి న అకౌంట్ ్స అందరు కార్యదర్శులు వెంటనే ప్రారంభిం చాలని అన్నారు.జెఎస్ఎస్ కి సంబంధిం చిన అన్ని టాస్కులలో వర్క్ నూరుశాతం ఉండాలని పెండింగ్‌లో లేకుండా చూడాలని అన్నారు. సచివాలయం సిబ్బంది చేతవాలింటరీల చేత వందశాతం బయోమెట్రిక్ వేయించాలని లేకపోతే జీతాలు కట్ చేయాలని తెలిపారు.సచివాలయ ఉద్యోగులు అనవసర శెలవులు ఎక్కువగా పెడుతున్నారని డిడిఒలు గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు.వాలింటరీ వారంలో మూడు సార్లు సచివాలయంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.సచివాలయ తనీఖిలలో ఎక్కువ మంది వాలింటరీలు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అలాంటివారిపై చర్యలు తప్పవహెచ్చరించారు. హౌసింగ్‌కి సంబందించిన డాక్యుమెంట్లను అందుబాటులో వుంచుకోవాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయితీలో హౌస్ ట్యాక్స్ కలక్ట్‌చేసి శానిటైజేషన్ ప్రతి రోజు గ్రామ పంచాయితీలో చేపట్టి స్పందన కార్యక్రమాన్ని ప్రతి రోజు 3 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించాలని అన్నారు.ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శిలు,మండల కో ఆర్డినేటర్లు,గాజుల ఇమ్రాన్,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కావలి ఎయంసి చైర్మన్‌గా సన్నిబోయిన ప్రసాద్ యాదవ్



**కావలి రూరల్, డిసెంబరు 19 ప్రభాతవార్త:** కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం గ్రామానికి చెందిన సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ ఎటువంటి ఆర్భాటం లేకుండా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో సోమవారం కావలి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు, పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అభినందనలు తెలియజేసి పూలబొకెలు అందజేసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైస్ చైర్మన్‌గా అల్లూరుకు చెందిన ఊటు శ్రీకాంత్‌రెడ్డి, డైరెక్టర్లుగా కోసూరు శేఖర్, తుళ్ళూరు రాజశేఖర్, గుమ్మడి లక్ష్మి, మధులత, ఆకుల సాలమ్ సుమ, గూడల సుచరిత, కోడూరు శ్రీకాంత్, షేక్ పర్వీన్ జాని, తటవర్తి వెంకట రమణయ్య, ఓగిరాల సుధాకర్‌లు చేత ఎయంసి సెక్రటరీ శ్రీనివాసులు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారిని వారి సన్నిహితులు, అభిమానులు ఘనంగా సత్కరించారు. గత కొద్దిరోజులుగా కాలయాపన చేస్తూ వచ్చిన కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎట్టకేలకు సోమవారం ప్రమాణస్వీకారం చేసింది.

## జై జగన్, జై వైసిపి అనకపోతే చంపేస్తాం !



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త:** జై జగన్...జై వైసిపి అని అనకపోతే మీ భార్యాభర్తలని చంపేసి వైద్యశాలను ధ్వంసం చేస్తానని గుర్తు తెలియని వ్యక్తులు మూడు రోజులుగా రకరకాల ఫోన్ నెంబర్లతో ఫోన్లు చేసి బెదిరింపులు చేస్తున్నారని బిజెపి కావలి పట్టణ మాజీ మహిళా అధ్యక్షురాలు, ప్రస్తుత ప్రవాస యోజన ప్రముఖ్ పద్మావతి శ్రీదేవి తెలిపారు. సభ్యసమాజం తలదించుకునేలా ఒక మహిళతో మాట్లాడకూడని పదజాలాలతో మూడు రోజులుగా బెదిరిస్తున్నారని ఆమె కావలి డిఎస్పీ వెంకట రమణను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. సెల్‌ఫోన్ నెంబర్లు కూడా రాసి ఇచ్చారు. ప్రాణహాని వుందని రక్షణ కల్పించాలని, బెదిరించిన వారిపై కఠిన చర్యలు గైకొనాలని ఆమె కోరారు. అనంతరం కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవలకాలంలో భారతీయ జనతా పార్టీ జిల్లా పార్లమెంటు పరిధిలోని మండలాలలో ప్రవాస యోజన ప్రముఖ్‌గా తనను నియమించారని ఆమె తెలిపారు. అందులో భాగంగా మూడు రోజుల పాటు నారాయణరెడ్డిపల్లి, అల్లిపురం తదితర ప్రాంతాలలో పర్యటించడం జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు, విడుదల చేస్తున్న నిధులపై ప్రజలకు, కార్యకర్తలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మనం కట్టే టాక్స్‌తో జగనన్న పథకం, చంద్రన్న పథకం అని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. నరేంద్ర మోడీ ఎన్ని పథకాలు పెట్టినా ప్రధానమంత్రి పథకమని అంటారే తప్ప మోడీ పథకమని అనరని తెలిపారు. తాను ప్రచారం చేసిన కార్యక్రమాల వీడియోలు ఫేస్‌బుక్‌లో పెట్టడం జరిగిందన్నారు. అప్పటి నుంచి తనకు తెలియని 40 కొత్త నెంబర్ల నుంచి ఎవరెవరో ఫోన్లు చేసి బిజెపి పార్టీ నేతల పేర్లతో బండ బూతులు తిట్టారన్నారు. ఈ రాష్ట్రంలోని బిజెపి నేతలు జగనన్న చంక నాకుతున్నారని చెప్పలేని బూతులతో తిట్టారన్నారు. సోమవారం మరో కొత్త నెంబరు నుంచి ఫోన్ చేసి 'జై జగన్...జై వైసిపి' అనకపోతే తనను, తన భర్తను చంపేస్తామని హెచ్చరికలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశారన్నారు. తన భర్త నిర్వహిస్తున్న వైద్యశాలను ధ్వంసం చేస్తామని హెచ్చరికలు చేశారన్నారు. కుటుంబ సభ్యుల సంగతి కూడా తేలుస్తామన్నారు. వెంటనే ఈ కొత్త ఫోన్ నెంబర్లు రాసి డిఎస్పీకి ఫిర్యాదు చేశానన్నారు. తన పార్టీకి చెందిన అగ్రనేతలకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.తనకు, తన కుటుంబానికి ఏదైనా జరిగితే తనకు ఫోన్ చేసి బెదిరించిన వారిదే బాధ్యత అని హెచ్చరికలు చేశారు.వెంటనే పోలీస్ అధికారులు స్పందించి వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట మహాదీక్షలు



**వింజమూరు, డిసెంబర్19ప్రభాతవార్త:**ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో తీవ్ర జాప్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎంఎస్‌పి నాయకులు మహాదీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే విషయంలో కొన్ని దశాబ్దాల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్య చేస్తున్నారని అంబేద్కర్ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో తాము అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోన వర్గీకరణ చేస్తామని చెప్పి నేడు నిర్లక్ష్యవైఖరి వహిస్తుందన్నారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను నమ్మించి మోసం చేయాలన్న ప్రభుత్వానికి బుద్ధిచెప్పాలన్నారు. ప్రస్తుతం జరుగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని రెండు తెలుగురాష్ట్రాల ఎంపి, రాజ్యసభ సభ్యులు కోరాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ నాయకులు జి.చినపెంచలయ్య, జి.మాధవ, ఎ.నాగేష్, డి.నాగయ్య, వెంకటేష్, రవీంద్ర, సాల్మాన్‌రాజు, మాలకొండయ్య, ఎస్.మెగాబాస్, డి.పెంచలయ్య, డి.మదన్, జి.పెంచల ప్రవీణ్, జి.బాలవెంగళరావ్, జి.మురళీకృష్ణ, డి.చినవెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న క్రీడా సంబరాలు ప్రారంభం



**వింజమూరు,డిసెంబర్19ప్రభాతవార్త:** ఈనెల 21న జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 50వ జన్మదినోత్సాన్ని పురస్కరించుకొని సోమవారం వింజమూరులోని బాలుర ఉన్నతపాఠశాలలో కబడ్డీపోటీలను ప్రారంభించారు . సర్పంచ్ నల్లగొండ్ల సృజన, పిఎసిఎస్ చైర్మెన్ జూపల్లి రాజారావ్, వైసిపి మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, వైకాపా నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, భోజన గోపి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, కొండారెడ్డిలు పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్‌వేసి జెండా ఊపి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసినప్పటి నుండి రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో నూతన మార్పులు తెచ్చేందుకు ప్రతి విద్యార్థి పాఠశాలకు రావాలనే ఉద్దేశంతో అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతిదీవెన తదితర పథకాల ద్వారా ఆర్థికసాయం అందిస్తుండడంతోపాటు నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా అధునాతనమైన పాఠశాల భవనాలు నిర్మించడం , పూర్తిస్థాయిలో బోధన, బోధనేతర సిబ్బందిని ఏర్పాటు చేయడం జగనన్న విద్యాభివృది ్ధకి చేస్తున్న కృషికి నిదర్శనమన్నారు. విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించి వారిలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో పిడి ప్రభాకర్‌రెడ్డి, ఎ.కిస్తీపురం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి, నాయకులు పైడాల రామిరెడ్డి , రాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పించన్ ఇప్పించండయ్యా

**వరికుంటపాడు, డిశంబర్19, ప్రభాతవార్త:**తనవయస్సు 75ఏళ్ళయినా పించన్‌కు అర్హుడనయినప్పటికి వెల్ఫేర్ అసిస్టెంటు నిర్లక్షంతో తనకు పించన్ రావడంలేదనిమండలంలోని తోటలచెరువుపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్‌భాష పించన్ ఇప్పించండయ్యా అంటు ఎం.పి.డి.ఒ ఎదుట కన్నీటి పర్యంతమయ్యాడు.గత సంవత్సరకాలంనుండి పెన్షన్ కోసం ధరఖాస్తుచేస్తే వెల్ఫేర్ అసిస్టెంటు నగదు ఇవ్వలేదన్న కారణంతో కుంటిసాకులు చెబుతు పెన్షన్‌కి ధరఖాస్తుచేసిన ఆన్‌లైన్‌లో నమోదుచేసినట్లు చెబుతు తనను సచివాలయానికి తిప్పుతున్నాడని వాపోయాడు.సంబందిత వెల్ఫేర్ అసిస్టెంటు నగదు ఇస్తేనే పనిచేస్తున్నాడని తనలాంటి పేదవారు వృద్దాప్యంలో సతమతమవుతుంటే కనికరం చూపడంలేదని ఆయన తనభాదనే వ్యక్తంచేశాడు.కావున మీరు దయవుంచి తనకు పెన్సన్ మంజూరు అయ్యేలా చూడాలని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అంచంతీసుకుంటున్న వెల్ఫేర్ అసిస్టెంటుపై కఠిన చర్యలు చేపట్టాలని ఆయన ఎం.పి.డి.ఒను కోరాడు.

## ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



**వింజమూరు,డిసెంబర్19ప్రభాతవార్త:** వింజమూరు మండలం చాకలికొండ పంచాయతీ పరిధిలోని బత్తినవారిపల్లిలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహ ఏర్పాటుకు సోమవారం బత్తినవారిపల్లి మెయిన్‌రోడ్డు సమీపంలో భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా అభిమానులు, గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ విగ్రహాన్ని 5సెంట్లు విస్తీర్ణంలో 18అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేయనున్నామన్నారు. జనవరి 18న ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బత్తినవారిపల్లి, జనార్ధనపురం, చాకలికొండ, గోళ్ళవారిపల్లి గ్రామాల ఎన్‌టిఆర్ అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్యాస్ గ్రిడ్‌పై ప్రశ్నించిన రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి



**నెల్లూరు కార్పోరేషన్ డిసెంబర్ 19 ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వన్‌నేషన్ వన్ గ్యాస్‌గ్రిడ్ పథకంపై పార్లమెంట్‌లో ప్రశ్నించారు. 33 వేల 5 వందల కిలోమీటర్లు మేర సహజావాయువు పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వలక్ష్యంగా పెట్టుకోవడం వాస్తవమేనా అని ప్రశ్నించారు. అలాగే అయితే ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ-విజయవాడ-నెల్లూరుప్రాంతాలను కవర్ చేయడానికి సహజవాయువుపైప్‌లైన్ రూపొందించబడినదన్న విషయం కూడా వాస్తవమేనా అని ఆయన ప్రశ్నించారు. అలాగే అయితే పైప్‌లైన్ ఎప్పుడు రూపొందించబడింది మరియు దానిని ఎప్పటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పైప్‌లైన్ ప్రాజక్టుయొక్క ప్రస్తుతస్థితి దానిని ఎప్పుడు ప్రారంభించబోతున్నారో తెలుపమని లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన కేంద్రమంత్రి రామేశ్వర్‌తేలి సమాధానం ఇస్తు నేషనల్ గ్యాస్ గ్రిడ్ కింద పెట్రోలియం, సహజవాయువు నియంతణ మండలి (పిఎన్‌జిఆర్‌బి) దేశంలో మొత్తం 33,603 కిలోమీటర్లు సహజవాయువు పైపులైన్లు అనుమతి, అధికారం ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గుండా వెళుతున్న కాకినాడ, విజయవాడ-నెల్లూరు సహజవాయువు పైప్‌లైలను మార్చి 2021 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. కాని అధీకృత సంస్థపూర్తి చేసే షేడ్యూలను మార్చి 2024 వరకు పొడిగించాలని అభ్యర్థించిందని తెలిపారు.

# వైసిపి నేతను పరామర్శించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేటకు చెందిన వైసిపి సీనియర్ నేత వై. విజయ్‌కుమార్‌ను కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యంగా వుండాలని ఎమ్మెల్యే చెప్పారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి ఎ. కె. సుందర్‌రాజ్, స్థానిక నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కరాజువారికండ్రికలో గడపగడపకు మన ప్రభుత్వం



**బిట్రగుంట, డిసెంబరు 19 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్-3 సచివాలయ పరిధిలో అక్కరాజువారికండ్రికలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులను వెంట పెట్టుకొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్దిదారుల ఇళ్ళకు వెళ్లారు. గడిచిన మూడున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆరా తీసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా గ్రామంలో అంతర్గత రోడ్లు మరమ్మతులు చేయాలని ప్రజలు ఆయన దృష్టికి తెచ్చారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు, ఎంపిడివో ఆర్. గోవిందరావు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిటిసి సభ్యులు, పార్టీ నేతలు మేకల శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# సీఎం బసవరాజ్ బొమ్మైని కలిసిన యశ్వంత్‌సింగ్



**నెల్లూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైని బెంగుళూరులోని బొమ్మై నివాసంలో నెల్లూరు జిల్లా భారతీయ జనతా యువమోర్చా అధ్యక్షుడు యశ్వంత్‌సింగ్ సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లాలో నెలకొని ఉన్న రాజకీయాలను గురించి బసవరాజ్ బొమ్మై అడిగి తెలుసుకుని, వాటిని గురించి కాసేపు చర్చించినట్లు యశ్వంత్‌సింగ్ వెల్లడించారు. అనంతరం కర్ణాటక సీఎం బొమ్మైని పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాను కప్పి సత్కరించడం జరిగిందని యశ్వంత్ తెలిపారు.

# జిల్లా బీసీ నేతలకు అదనపు బాధ్యతలు

**నెల్లూరు డిసెంబర్ 19, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు. అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర బీసీసెల్ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న గంజాం. రాఘవేంద్రకు రాష్ట్ర బీసీ ఫెడరేషన్ (బీసీ విభాగం, బీసీ సాధికారిక సమితి), సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా, అగ్నికులక్షత్రియ, మత్స్యకార, వన్యకులక్షత్రియ, బెస్త, వడ్డే కులాల సాధికార కమిటీల రాష్ట్ర సమన్వయ కర్తగా కొండూరు. పాలిశెట్టిలను నియమించినట్లు పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి కొల్లు. రవీంద్ర సోమవారం టీడీపీ కార్యాలయం నుండి వెలువడిన ప్రకటనలో తెలిపారు.

# పంటపొలాలను పరిశీలించిన శశిభూషణ్‌రెడ్డి



సంగం డిసెంబర్ 19 ప్రభాతవార్తసంగం మండలంలోని ఎస్‌విఆర్ పురం గ్రామంలో తుఫాన్ వలన నష్టపోయిన పంట పొలాలను బిజెపికిసాన్‌మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శశిభూషణ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కాలం బుజ్జిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగావారు రైతులతో మాట్లాడారు. పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులను అన్ని విదాలా ఆదుకుంటామనివారు హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండలంలోని బిజెపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# చుంచులూరులో అంకమ్మ మల్లెంకొండేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



**మర్రిపాడు, డిసెంబర్19ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం చుంచులూరులో కోరెపు వంశీయుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంకమ్మ మల్లెంకొండేశ్వరస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. కుంభాభిషేకం, వివిధరకాల హోమాలు, పూజలు నిర్వహించి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ఈకార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి అన్నప్రసాదాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గృహాలను లబ్దిదారులకు అందజేయాలి



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త** కావలి మున్సిపాల్టీ పరిధిలో మద్దూరుపాడులో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన గృహాలను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్ది కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో బిజెపి నేతలు సోమవారం కావలి ఆర్డీవో శీనానాయక్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బ్రహ్మానందం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గత ప్రభుత్వం పేదలకు గృహ వసతి కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ స్థాయిలో టిడ్కో ఇళ్లను నిర్మించడం జరిగిందన్నారు. ఆ ఇళ్లను లబ్దిదారులకు కట్టబెట్టడంలో వైసిపి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. లబ్దిదారులు గత నాలుగు సంవత్సరాలుగా అద్దె గృహాలలో వుంటూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ గురించి ప్రస్తావిస్తూ మూడున్నరేళ్ళలో కేవలం ఐదు ఇళ్లే పూర్తయినట్లు నమోదైందన్నారు. ఈ ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తుందో అర్దమవుతుందని ఎద్దేవ చేశారు. అలాగే కావలి మున్సిపాల్టీ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా చుక్కల భూముల సమస్య ప్రజల్ని పట్టిపీడుస్తుందన్నారు. ఈ సమస్యని పరిష్కరించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ విస్తారక్ ప్రముఖ్ రఘునాథరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వాయుగండ్ల సుధీర్, మందా కిరణ్‌కుమార్, లక్కరాజు భాస్కర్, సుందరశెట్టి సుజి, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, కిసాన్ మోర్చ పట్టణ అధ్యక్షుడు తుమాటి తిరుపతిస్వామి, కూరాకుల సవీంద్ర, అక్కిలిగుంట జీవ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టు పరిశీలన వేగవంతం కావాలి



కోవూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త : ఉపాధ్యయ శాసనమండలి ఎన్నికలరు సంబంధించి ప్రస్తుతం నమొ దైన ఓటరు పత్రాలను పూర్తి స్థాయిలో. పారదర్శకంగా పరిశీలన పూర్తిచేయాని సీఈఓ చిరంజీవి పేర్కొ న్నారు. కోవూరులోని తహసిల్దారు కార్యాలయలో సోమవారం సాయంత్రం అయన ఓటరు నమోదు పత్రాలకు సంబంధించి తహసిల్దారు పద్మజతో చర్చించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఈ పరిశీలన కార్యక్రమం మరింత వేగవంతం చెయాలని అయన పేర్కొన్నారు.

# అసోసియేషన్ ఏన్నిక ఏకగ్రీవం



**కోవూరు, డిసెంబరు 19 ప్రభాతవార్త :**ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్, కోవూరు తాలూకా యూనిట్ జనరల్ బాడీ ఎన్నికలు తేదీ 19.12.2022న సాయంత్రం మండల పరిషత్ కార్యాలయం లో నిర్యహించారు. ఎన్నికల అధికారిగా ఎంపీడీవో శ్రీహరి, ఎన్నికల పరిశిలకులుగా ఏ. అనిల్ కుమార్ వ్యవహరించారు. అధ్యక్షులుగా బి. రమేష్ ఉపాధ్యక్షులుగా టి. రవీంద్ర కార్యదర్శిగా టి. సీనమ్మ సంయుక్త కార్యదర్శిగా ఎస్‌కే. హుమాయున్ కోశాధికారిగా ఎం. భరత్ జిల్లా కౌన్సిలర్ గా బి. శ్రీనివాస్ కుమార్ కౌన్సిలర్ 2 గా కే. సందీప్ ఏకగ్రివంగా ఎన్నుకొనుట జరిగింది. ఎన్నికైన వారి చేత ఎన్నికల అధికారి ఎంపీడీవో శ్రీహరి ప్రమాణ స్వీకారం చేయించారు.

# రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకొని పాలకవర్గం పనిచేయాలి



**కావలి, డిసెంబరు 19 ప్రభాతవార్త** రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకొని నూతన వ్యవసాయ కమిటీ పాలకవర్గం పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మద్దూరుపాడులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో సోమవారం నిరాడంబరంగా జరిగింది. నూతన ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్‌తో పాటు కమిటీ సభ్యుల్ని ఆయన సత్కరించి అభినందించి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్ కమిటీకి రావాల్సిన ఆదాయ వనరులను సమకూర్చి రైతుల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. కావలి నియోజకవర్గంలో రైతాంగాభివృద్ధికి పెద్దపీట వేయాలన్నారు. రాగద్వేషాలకు అతీతంగా పాలకవర్గం పనిచేసి రైతుల మన్ననలు పొందాలన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎయంసి చైర్మన్‌గా మన్నెమాల సుకుమార్‌రెడ్డి పనిచేశారన్నారు. ఆయన రెండేళ్ళ పదవీ కాలం ముగిసిందన్నారు. నూతనంగా సన్నిబోయిన ప్రసాద్ చైర్మన్‌గా కమిటీని ప్రకటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిల సహకారంతో కావలి రూరల్ మండలంలో 23 కోట్ల రూపాయల నిధులతో రోడ్లను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కావలి పెద్దపవని రోడ్డు నుండి సిరిపురం, చలంచర్ల, పెద్దవరం మీదుగా రోడ్డును నిర్మించడం జరుగుతుందన్నారు. అలాగే జాతీయ రహదారి నుంచి చెంచుగానిపాళెం వరకు రోడ్డును పునరుద్దరించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా 32 కోట్ల రూపాయలతో అల్లూరు, బోగోలు మండలాలలో రోడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. రైతుల పొలాల్లోకి రాకపోకలు సాగించేందుకు అంతర్గత రోడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మిలను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. వ్యవసాయ శాఖ ఎడిఎ కన్నయ్య, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, వైసిపి నేతలు, కార్యకర్తలు, వ్యవసాయ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే సహకారంతో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీకి మంచి పేరు తెస్తా...**

కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అండదండలతో కావలి వ్యవసాయ మార్కెట్ కమిటీకి మంచి పేరు తెస్తానని నూతన ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్(చెన్నాయపాళెం ప్రసాద్) తెలిపారు. తనను ఈ స్థాయికి తీసుకొచ్చిన ఘనత ఎమ్మెల్యే ప్రతాపన్నదేనన్నారు. తనకు ఈ పదవి కట్టబెట్టడంలో ఎన్నో అవరోదాలు ఏర్పడినప్పటికీ వాటిని లెక్కచేయకుండా ఎమ్మెల్యే తనకు ఎయంసి పట్టం కట్టారని ఆయన రుణం తీర్చుకోలేనిదన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రైతుల అభ్యున్నతికి పాటుపడుతూ కమిటీ లక్ష్యాలను ఛేదిస్తానన్నారు.

# నూతన వదువురులను ఆశీర్వదించిన బొల్లినేని



**సీతారామపురం డిసెంబర్ 19 ప్రభాతవార్త** మండలంలోని పోలంగారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్య కర్త గడ్డం భీమాజనేయులు కుమారుడు అశోక్ వివాహానికిఉదయగిరి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బొల్లినేని వెంకటరామారావు హాజరై నూతన వధువురులను ఆశీర్వదించారు. అనంతరం పార్టీ నాయ కులతో సమావేశం అయ్యారు. మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, పోలంగారిపల్లి, సీతారామపురం, సర్పంచ్‌లు ముత్తూరు వెంకటుసుబ్బయ్య, కొడవటి కంటి బాగ్యమ్మ, సీనియర్‌నాయకులు వెంకటేశ్వర్లు, జాషువా, అబ్బిరెడ్డి, నియోజకవర్గ తెలుగుయువత క్యాదర్శి రఘురామయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకే గడపగడపకు మన ప్రభుత్వం



**సంగం డిసెంబర్ 19 ప్రభాతవార్త** సంగం మండలంలోని వుడహౌస్‌పేట, చెన్నవరపాడు గ్రామాలలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన గడగడపకుతిరుగుతు ప్రజలకు ప్రభుత్వం పంపించిన కరపత్రాలు అందజేశారు. వారికి అందిన సంక్షేమ పథకాల గురించివివరించారు. ప్రజల్ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే మాటాడుతు జనవరి నుండిపెన్షన్ పెరగనుందని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాలుఅమలు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పులగం శంకరెడ్డి, కంఠాబత్తిన రఘునాదరెడ్డి, మాజీ జడ్పిటిసి తుంగా ఇదుదార్‌రెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, మానికల చందు, ఫణి, పట్టాభి, కోటారెడ్డి, సర్పంచ్‌లు పావళ్ల మంజుల, శోభాబాలనాయుదు, డిప్యూటి తహసిల్దారు లక్ష్మీప్రసన్న, ఎంపిడిఒ గోపి, విఒపిఆర్‌డి అప్పాజీ, హౌసింగ్ ఖరిముల్లా, ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్, ఇరిగేషన్ ఏఇ కృష్ణా, తదితరులున్నారు.

# కాశీవిశ్వేశ్వర స్వామి క్యాలెండర్ ఆవిష్కరణ



**వింజమూరు, డిసెంబర్19ప్రభాతవార్త:** వింజమూరులోని గంగా, భవాని సమేత శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ క్యాలెండర్ ను ఎస్ఐ జంపాని కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పొన్నూరు ప్రకాష్ , కొండా చంద్రమౌళి, అర్చకులు కోవూరు సాయికుమార్ లు ఎస్ఐ జంపాని కుమార్ చే కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాచుర్యంతోముద్రించిన కాలెండర్‌ను ఆవిష్కరించడం శుభపరిణామమన్నారు. ఆలయకమిటీ సభ్యులు, ఉభయకర్తలు, భక్తుల సహాయ , సహకారాలతో ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని , స్వామివారి పూజలు, సేవలను వివరిస్తూ క్యాలెండర్‌ను తయారు చేయించామని, ఎంతో మహాన్వితం కలిగిన ఆలయం పేరుతో క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని ఎస్ఐ పేర్కొన్నారు. నూతనంగా ముద్రించిన క్యాలెండర్లను ఉభయకర్తలకు , ఆలయ కమిటీ మెంబర్లకు , పురప్రముఖులకు అందజేస్తామన్నారు . ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# నిర్దేశించిన సమయానికి పరిష్కారం అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, నిర్దేశించిన సమయం లోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత అధికారులకు సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదు దారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించి గడవు లోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులకు ఆదేశించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడవు లోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా 8 సమస్యలు, స్పందన వేదికలో 24 విజ్ఞప్తులను అందుకున్నామని, గడవు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. స్పందనలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, ఈఈ సంజయ్, సెక్రటరీ హేమావతి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కరిష్మాకు యంగ్ అచీవర్ అవార్డు బహుకరణ



**రాపూరు డిసెంబరు19, ప్రభాతవార్త:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మండల కేంద్ర మైన రాపూరుకు చెందిన షేక్ మన్సూర్ గౌస్ మొహిద్దీన్, రేష్మ దంపతుల ద్వితీయ కుమార్తె షేక్ మన్సూరు కరిష్మాకు తమిళనాడు రాష్ట్రం కాంచీపురం జిల్లా వండలూరులోని బిఎస్ఏ క్రీసెంట్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సంఘం యంగ్ అచీవర్ అవార్డును బహుకరిం చారు. తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరంలోని మైలా పూర్, క్లారియన్ హోటల్ ప్రెసిడెంట్ డాక్టర్ రాధాకృ ష్ణన్ సలైలో జరిగిన హ్యాంగ్ అవుట్ 2022 ఆరవ వార్షిక అవార్డుల రాత్రి కార్యక్రమానికి కరిష్మాను ఆహ్వానించి ఈ అవార్డును తన తల్లి సమేతంగా అవార్డును అందజేశారు. యూనివర్సిటీలో 2016 నుంచి 2020 వరకు వరుసగా 8 సెమిస్టర్స్‌లో టాపర్‌గా నిలిచి నందుకు మరియు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న సమయంలోనే ప్రముఖ ఐదు కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందినందుకు, గత రెండేళ్లుగా చెన్నైలోని ఫోర్డ్ కార్ల కంపెనీలో పనితనంలో విజయాలు సాధించినందుకు ఈ అవార్డును ప్రధానం చేశారు. యూనివర్సిటీలో 2014 నుంచి 2022 వరకు చదివిన విద్యార్థులలో అన్ని విభాగాల నుంచి ఇప్పటివరకు ఒకే ఒక్కరిని ఎంపిక చేయగా ఆ ఒక్కరు కరిష్మా కావడం విశేషం. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత కరిష్మా మాట్లాడుతూ చిన్న గ్రామంలో జన్మించినప్పటికీ ఉన్నత విద్య అందించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, ఈ అవార్డుకు నన్ను నామినేట్ చేసిన నా స్నేహితులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు. ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు స్వశక్తితో జీవించడానికి విద్య చాలా ముఖ్యమని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ చదువుకుని తమ జీవితాన్ని మెరుగ్గా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

# పోస్టర్ ఆవిష్కరణ




**నెల్లూరు అర్బన్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం జిల్లా కలెక్టర్ కె. వి. ఎన్. చక్రధర్‌బాబు గుడ్ గవర్నన్స్ వీక్ పై రూపొందించిన పోస్టర్‌ను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు.